keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

ఆదివారం, 04 డిసెంబర్ 2022 పేజీలు : 08

## ప్రజలకు

# జవాబుదారీగా ఉండాలి

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**నేలకొండపల్లి, డిసెంబర్03, కెరటం న్యూస్**

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. శనివారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలు అడిగిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి జవాబుదారీగా ఉండాలన్నారు. అధికారులు ఉన్నత చదువుల ద్వారా ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేసే అవకాశాలను పొందడం సంతోష దాయకమన్నారు. అటువంటి అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ కాలేవన్నారు. అధికారులు నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వల్లే ప్రభుత్వ పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నించడమే పనిగా పెట్టుకోవద్దని అధికారులు పనిచేయడం లేదంటూ నిందించడం సరికాదన్నారు. అధికారులు చేస్తున్న పనులకు సహకరిస్తూ గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి 60 వేల కోట్ల రూపాయల నిధులు రావాల్సి ఉన్నాయని సకాలంలో నిధులు రాకపోవడంతో గ్రామాలలో జరిగే అభివృద్ధి పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన వ్యవసాయ సంబంధిత సబ్సిడీలను నూరు శాతం నిలిపివేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు త్వరలోనే అవసరమైన నిధులను మంజూరు చేస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు తమ గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి తనకు సమాచారం అందించాలని వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మండలం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తమ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి తమ భార్యల పుస్తెలతాడు అమ్ముకొని పనులు చేసిన నేటికీ బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు వచ్చేంతవరకు ఏ పనులు చేయలమంటూ చేతులెత్తేశారు. నోటీసులు ఇచ్చుకుంటారో! సస్పెండ్ చేస్తారో! మీ ఇష్టం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ బొడ్డు బొందయ్య పలు సమస్యలను మిగతా 2వ పేజీలో

## భట్టి చెక్కిన 'పొలిటికల్ శిల్పం'

# మల్లు నందిని






# జవాబుదారీగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రాజేశ్వరపురం సర్పంచి దండా పుల్లయ్య మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రభుత్వ భూమిని సర్వే చేసి గ్రామపంచాయతీకి అప్పగించాలని అధికారులను కోరారు. అమ్మగూడెం సర్పంచ్ గండు సతీష్ మాట్లాడుతూ తమ గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు నేటికీ బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బిల్లులు వచ్చేంతవరకు ఇకనుండి ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేమని ఈ విషయంలో తమకు నోటీసులు ఇచ్చిన సస్పెండ్ చేసిన తాము చేసేది ఏమీ చేయలేమన్నారు. ఆచార్యగూడెం సర్పంచ్ రేగురి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల తీరు సరిగా లేదని గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. విద్యుత్తు స్తంభాలు సొంతంగా భరిస్తామని చెప్పిన సంబంధిత వైర్లు వేయడం లేదన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీవో కే జమలారెడ్డి, తహసిల్దార్ ధార ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ఎస్ వి కే నారాయణరావు, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, విద్యుత్ ఏఈ రామారావు, ఎక్సైజ్ ఎస్సై శంకర్, మత్స్యశాఖ ఏడి చాముండేశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, ఐకెపి ఎపిఎం అశోక్ రాణి, సీసీ పెదపాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను
# పరామర్శించిన ఎమ్మెల్సీ



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం కామంచకల్ లో ఇటీవలే గాయపడిన టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతాప్ నేని గాంధీ, వేణు లను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ శనివారం బాధితుల నివాసానికి వెల్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు గాయపడిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుల పై, కార్యకర్తలపై ఉద్దేశ్య పూర్వకంగా దాడులు జరుగుతే ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రూరల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పిటిసి వరప్రసాద్ డిసిసి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఇతర టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# అయ్యప్ప పడిపూజలో పొంగులేటి శీనన్న

## ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పట్టణాల్లో పర్యటించిన మాజీ ఎంపీ

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని కొత్తగూడెం గ్రామంలో శనివారం జరిగిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములందరితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములందరూ కలిసి పొంగులేటిని ఘనంగా సత్కారించారు. అదేవిధంగా ముస్తఫానగర్ లో శ్రీ దివ్యమణికంఠ అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపడిపూజలోనూ ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, చేతుల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



**ఖమ్మం నగరంలో పర్యటించిన పొంగులేటి**

తెరాస రాష్ట్రనాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం నగరంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పి.వి.ఆర్ గార్డెన్స్, వాసవీ గార్డెన్స్, రత్న గార్డెన్స్ లలో జరిగిన వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. న్యూఇరా గోపిరెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని అభినందనలు తెలిపారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, కొణిజర్ల ఎంపీపీ గోసుమధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, చింతమళ్ల గురుమూర్తి, మియాభాయ్, ఎయిర్టెల్ నరసింహారావు, అనంతరెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, మద్దికిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అర్వపల్లి శివ, ఆరీఫ్, చల్లా రామకృష్ణారెడ్డి, అల్లీపురం నాగేశ్వరరావు, చేతుల నాగేశ్వరరావు, కాంపాటి రమేష్, బి. ఆదిత్య, గాదె నిఖిల్, రమాదేవి ఉన్నారు.

**కోల్ ఇండియా సింగరేణి క్రీడా మహొత్సవాల్లో పొంగులేటి**

**కొత్తగూడెం:** కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న కోల్ ఇండియా సింగరేణి క్రీడా మహోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ప్రసంగించారు. ఆహ్లాదవాతావరణంలో పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహక కమిటీ బాధ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు పొంగులేటిని ఘనంగా సత్కారించారు. అదేవిధంగా కొత్తగూడెంలోని పలు ప్రాంతాల్లో జరిగిన శుభ, అశుభ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, తెరాస రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్లమురళి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ కోటా రాంబాబు, సోమిరెడ్డి, చీకటి కార్తీక్, గౌస్ భాయ్, ఖమ్మం నగర కార్పొరేటర్ దొడ్డా నగేష్, సత్తిరెడ్డి, సంపత్, రాము, జక్కుపల్లి ప్రసాద్, దేవరగట్ల ప్రసాద్, కలకోటి రాజు, పవన్, నవీన్, కుశాల్, వడ్డెం సతీష్, వికాస్ తదితరులు ఉన్నారు.

## నేడే ప్రయివేటు వైద్యుల క్రికెట్ టోర్నమెంట్

**పోటీలో నాలుగు జట్లు.. టోర్నీ ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.ప్రదీప్**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నేడు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో హైదరాబాద్ స్లైజర్స్ ఫార్మా స్యూటికల్స్ ఆధ్వర్యంలో ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ జిల్లాల వైద్యులు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ క్రికెట్ టోర్నీ జరుగుతుందని ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ కురపాటి ప్రదీప్ తెలిపారు. ఖమ్మం కొత్తగూడెం భద్రాద్రి, నల్గొండ జిల్లాల మధ్య లీగ్ ఛాంపియన్షిప్ జరుగు తుందన్నారు. దీని నిర్వహణ బాధ్యతలను హైదరాబాద్ స్లైజర్స్ ఫార్మాసిటికల్స్ వారి సౌజన్యంతో జరుగు తుందని ప్రముఖ డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ వెంకట్రెడ్డి డాక్టర్ బిఎస్ రావు వ్యవహరిస్తారని తెలిపారు. స్నేహ పూర్వక వాతావరణంలో పోటీలు జరుగుతాయన్నారు. క్రికెట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సకాలంలో మైదానానికి చేరుకోవాలని డా.ప్రదీప్కుమార్ కోరారు.

## టీఆర్ఎస్‌ను బద్నాం చేసే బీజేపీ కుట్రలు సాగనియ్యం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**




దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని సంక్షేమ ఫలాలు అందిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ అనేక విధాలుగా కుట్రలకు దిగుతోందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మండిపడ్డారు. ఇదే క్రమంలో తమ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను గందరగోళం చేసే ప్రకటనలు వామపక్ష నాయకులు చెయ్యొద్దంటూ మీడియా సమావేశం వేదికగా ఎమ్మెల్సీ తాతా మధు కోరారు. శనివారం ఖమ్మంలోని టీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసే దురుద్దేశంతోనే లిక్కర్ స్కామ్ పేరుతో కవితమ్మకు నోటీసులు పంపిందని తాతా మధుసూదన్ విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే శక్తి లేని బిజెపి పార్టీ నాయకులు గుంట నక్క రాజకీయాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. చైతన్యవంతమైన తెలంగాణ బిడ్డలను బిజెపి కుటిల రాజకీయాలతో తప్పుదోవ పట్టించలేదని స్పష్టం చేశారు. బిజెపి పార్టీ నాయకులకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. షర్మిల బిజెపి పార్టీ స్పాన్సర్ గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. . సుభిక్షమైన పాలనతో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని పాకిస్తాన్ లాగా ఉంది అంటూ హేళన చేయటంతోనే మీ అక్కసు ఏమిటో అర్థం అయిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎటువంటి నిర్ణయానికైనా కట్టుబడి కెసిఆర్ ప్రకటించిన అభ్యర్థి గెలిపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తగా పనిచేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో వామపక్ష సోదరులతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో ఖమ్మం రూరల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, ఎంపీపీ బెల్లం ఉమా, జడ్పిటిసి వరప్రసాద్, సిసిపి డైరెక్ట్ ఇంటూరి శేఖర్, వైస్ ఎంపీపీ దర్గయ్య, రైతు కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న , తిరుమలాయపాలెం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, చామకూరి రాజు, ఇతర టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల, ఉద్యోగుల

# హక్కులు హరిస్తున్న బీజేపీ



ఖమ్మం, కెరటం న్యూస్

బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక, ఉద్యోగుల హక్కులు హరించే విధానాలు అవలంలంబిస్తోందని సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు ఎం సాయిబాబా విమర్శించారు. శనివారం ఖమ్మంలోని మంచికంటి భవనంలో సిఐటియూ ఖమ్మం జిల్లా 11వ మహా సభ సంఘం జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ అధ్యక్షతన సభ జరిగింది. తొలుత సంఘం జెండాను సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ ఎగరవేశారు. అనంతరం ఈ మహాసభ లో అయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులను కాలు రాస్తుందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ రూ.15 వేల నుంచి రూ.16 వేలకు మించి ఇచ్చే పరిస్థితి లేదన్నారు. సుమారు మూడు లక్షల మంది కార్మికులకు రూ.11 వేలకు మించి వేతనం రావడం లేదన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి 8 గడిచినా కార్మికులకు ఇచ్చిన ఏఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఆర్‌టిసి కార్మికుల హక్కులను 55 రోజులు సమ్మె చేసిన వారి సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. టిఆర్ఎస్ అధికారులకు వస్తే కాంట్రాక్ట్ కార్మికులు పదం అనేది ఉండదని కెసిఆర్ పదేపదే చెప్పి కార్మికులను విస్మరించారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై మరింత సంఘటిత ఉద్యమానికి కార్మికుల ఉద్యోగులు సిద్ధం కావాలని ఆ దిశగా ఖమ్మం జిల్లాలో గ్రామస్థాయి వరకు సిఐటియు విస్తరింప చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్, పి రమ్య ,సిహెచ్ విఠల్ పి మోహన్ రావు, మూదాం శ్రీను, పి.రమ్య, కోటేశ్వరి, తిరుమల చారి, చంద్రశేఖర్, వై విక్రం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో

# శ్రీకాంత చారికి ఘన నివాళులు



ఖమ్మం, కెరటం న్యూస్

అమరవీరుల స్థూపం వద్ద 'మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఘన కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. శ్రీకాంతాచారి త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోము అని స్వరాష్ట్ర సాధనలో అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమాలలో తన బలిదానంతో అగ్గిరాజేసిన అమరుడు కాసోజు శ్రీకాంతాచారి ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని పెంచారంటూ ఆయన త్యాగాన్ని నెటిజన్లు గుర్తు చేసుకుంటున్నారు. చనిపోయే ముందు కూడా ' జై తెలంగాణ' అంటూ నినదించి.. ఆత్మబలిదానం చేసుకొన్న క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేమంటూ ఉద్యమకారులు అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ కృష్ణారావు, డోకూపర్తి సుబ్బారావు, ములకలపల్లి సురేష్, పాలకుర్తి కృష్ణ, గుంతేటి వీరభద్రం, నైమ్, పగడాల నరేందర్, పద్మచారీ, బురాన్, అసిఫ్, బత్తిన మధు గౌడ్, నాగుల్మీరా, తెలంగాణ శ్రీనివాస్, గంగాధర్, రమాదేవి, లింగాల రవి, శ్రీనివాసరెడ్డి, మస్తాన్,అబ్దుల రెహమాన్, గరిడేపల్లి సత్యనారాయణ , బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీకి

# మోక్షం ఎప్పుడు?



కూసుమంచి డిసెంబర్ 3, కెరటం న్యూస్

రైతు రుణమాఫీ చేస్తామని యావత్ తెలంగాణ రైతన్నల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టి తొమ్మిదేళ్ల అయినప్పటికీ నేటికి రైతు రుణమాఫీ చేయకుండా యావత్ తెలంగాణ రైతన్నలను మోసం చేస్తున్నాడని తెలంగాణ రాష్ట్ర టిడిపి కార్యదర్శి జెర్పుల శ్రీనివాస్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతన్నలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాడని పేర్కొ న్నారు. రైతులు బ్యాంకులో నుంచి తీసుకున్న 20,వేల, 30 వేల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఉద్దేశంతో, బ్యాంకులకు డబ్బులు చెల్లించని క్రమంలో లక్షల రూపాయలు అప్పుచేసి రైతులపై మోపడం జరిగిందని విమర్శించారు. రైతన్నలను నిట్ట నిలువుగా మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గదే దిగాలని డిమాండ్ చేశారు .ఓట్ల ప్రచారంలో హామీలు వర్షం కురిపిస్తూ ఇబడి ముప్పిడిగా తప్పుడు హామీలు ఇవ్వడం ఎన్నికలలో గెలవడం తప్ప ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పూర్తిగా విఫ్లమయ్యారని విమర్శించారు. నీళ్ల నిధులు నియామకాలు, కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు కేసిఆర్ మాటలకు మోసపోయి ఓట్లు వేశారని తెలిపారు .ఓట్లు వేసిన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలం వెళ్ళదిస్తూ రాష్ట్ర ప్రజలను ఇబ్బందుల్లోకి నెడుస్తున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలంతా ఇతర పార్టీలకు చెందిన వారిని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీకి సొంత క్యాడర్ లేదని వలస వచ్చిన వారే పార్టీలో ఉన్నారని వచ్చే ఎన్నిక నాటికి ఆ పార్టీకి ఖాళీ కావడం ఖాయమని అన్నారు. మరో రెండు నెలలు టిడిపి పార్టీలోకి తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ నేతలు అంతా క్యూ కట్టడం ఖాయమని తెలిపారు. టిడిపి ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందని, రాజకీయ ఆర్థిక, విద్య, వైద్య రంగాలన్నీటిలోనే ప్రజలకు మేలు చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వం వైభవం రావడం ఖాయమని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి అధికార పార్టీకి టిఆర్ఎస్ పార్టీలోని ముఖ్య నేతలు అంతా వరుస కట్టెందుకు మంతనాలు జరుగుతున్నాయని తెలిపారు. టిడిపి వైభవాని అడ్డుకునేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి సాధ్యం కాదని, 2014 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఎంతగా సీట్లు గెలిచిందో ,వచ్చే ఏడాది నిర్వహించనున్న ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ కోటలు పెక్కులు కూలిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మందపల్లి కోటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గోవింద ఎల్లయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గోపి ఎంకన్న, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అశోక్, మండల మైనార్టీ నాయకులు ఎస్కే దస్తగిరి, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఉదయ్ కుమార్, టిడిపి మండల నాయకులు సంద్ర రమేష్, ముస్తఫా, రామనాథం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నందిని బర్త్ డే



చింతకాని, కెరటం న్యూస్

అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క అడ్వాన్స్ బర్త్ డే సందర్భంగా చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చగాని సతీష్ ఇంటి దగ్గర కేక్ కటింగ్ చేయటం జరిగింది ముఖ్య అతిథులుగా అమ్మ నందిని విక్రమార్క, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, సీతంపేట గ్రామ సర్పంచ్ నారపోగు కొండలరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సట్టు వెంకటేశ్వర్లు, పర్చగాని సీతయ్య గారు కాశీ మాల హరీష్ గుండ్ల మహేష్ లక్ష్మి మరీదు రుక్మిణమ్మ రమాదేవి నాగమణి పాల్గొన్నారు.

# భారీ హెూల్డింగ్ లు ఏర్పాటు

ఖమ్మం, కెరటం న్యూస్




కేరళ రాష్ట్ర ముఖ్య మంత్రి పినరయి విజయన్ ఈ నెల29న ఖమ్మం రానున్న నేపథ్యంలో ప్రచారం జోరం దుకుంది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మం నగరంలో ఈనెల 29,30,31వ తేదీలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా లక్ష మంది ప్రజలతో ఈనెల 29న ఇల్లెందు రోడ్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరు అవుతున్నారు. ఈ క్రమంలో నగరంలో పలు సెంటర్స్ లో భారీ హెూల్డింగ్ లను ఏర్పాటు చేశారు. రోడ్ లో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెూల్డింగ్ లను రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, అభిమానులు కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, నర్రా రమేష్, భుక్యా.ఉపేంద్ర, డి నాగరాజు, ఇ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

### శ్రీనివాసరావు భార్య, పిల్లలను పరామర్శించి

# ఓదార్చి ధైర్యం చెప్పిన సీఎల్పీ నేత



ఖమ్మం ప్రతినిధి, కెరటం న్యూస్

విధి నిర్వహణలో దారుణంగా హత్యకు గురైన ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు కుటుంబానికి రూ. 50 లక్షలు పరిహారం కాకుండా కోటి రూపాయలు పరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం, జిల్లా రఘునాథపాలెం మండలం, ఈర్లపూడి గ్రామానికి వెళ్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు భార్యా పిల్లలను తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ స్థితిగతులను, ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సంతాపం సానుభూతిని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. విధి నిర్వహణలో నిఖార్సయిన నిజాయితీ అధికారి శ్రీనివాసరావు ప్రాణాలు కోల్పోవడం చాలా దారుణమైన సంఘటన అన్నారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని పేర్కొన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 50 లక్షల పరిహారంతో ఆ కుటుంబానికి న్యాయం జరగదు అన్నారు. కనీసం కోటి రూపాయలు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్టుగానే డిప్యూటీ తహసీల్దార్ ర్యాంక్ ఉద్యోగం వెంటనే ఆ కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోడు పట్టాలు పంపిణీ చేస్తామని పలుమార్లు ప్రభుత్వం ప్రకటన చేసింది అన్నారు. ప్రభుత్వం చేసిన ప్రకటన కాగితాలకే పరిమితం కావడంతో సమస్యను పరిష్కరించకుండా నాన్చుడు ధోరణి అవలంబిస్తుందన్నారు. పోడు భూముల రగడ జటిలం కావడం వల్ల విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించిన శ్రీనివాసరావు ప్రాణం పోయిందని ఇందుకు ప్రభుత్వ తప్పిదాలు విధానాలే కారణమని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ పోడు భూముల వద్ద కుర్చీ వేసుకొని సమస్యను పరిష్కరిస్తానని ప్రగల్బాలు పలికి 8 ఏండ్లు అవుతున్నదని గుర్తు చేశారు. కుర్చీ వేసుకొని పోడు సమస్య పరిష్కరిస్తానన్న కేసీఆర్ ఎటు వెళ్లాడో తెలియడం లేదన్నారు. ప్రభుత్వ విధానపరమైన తప్పిదాల వల్లనే ఇలాంటి ఘటనలు ఇంకా పునరావృతం అవుతావున్నయన్నారు. ప్రభుత్వం పోడు భూముల రైతుల సమస్యలను నాన్చకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి సంబంధిత రైతులకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉన్నారు.




### న్యాయం, సమానత్వం పరిఢవిల్లాలంటే

# మన ఇంటి నుంచి ప్రారంభం కావాలి



ఖమ్మం కలెక్టరేట్; కెరటం న్యూస్

న్యాయం, సమానత్వం పరిఢవిల్లాలంటే అది మన ఇంటి నుంచి ప్రారంభం కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ పై న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ, జ్ఞానం అందరికీ సంబంధించిందని కానీ కొన్ని కారణాలవల్ల ప్రజలకి విజ్ఞానం అందకపోవటంతో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి చైతన్య సదస్సులు నిర్వహించి విజ్ఞానాన్ని పంచుతున్నట్లు ఆయన వివరించారు. ప్రజల కోసం అవగాహన నిమిత్తం బాల కార్మిక వ్యవస్థ, భ్రూణ హత్యలు, అవినీతి, రోడ్డు నియమాలు తదితరాలపై పోస్టర్లను ఆవిష్కరించి వివిధ ప్రదేశాలలో వుంచినట్లు న్యాయమూర్తి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా న్యాయమూర్తి చొరవతో ప్రజలలో అవగాహన పెంచే నిమిత్తం వివిధ పోస్టర్లను తయారు చేయడం అభినందనీయమన్నారు. పోలీసు కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ప్రజలందరూ తమ ఆరోగ్య పరిరక్షణ కోసం నడక సాధన చేస్తున్నట్లుగానే సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం అవగాహన కార్యక్రమాలకు హాజరు కావాలని కోరారు. అనంతరం జిల్లా న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, ఎన్. సంతోష్ కుమార్, శాంతి సోనీ, మౌనిక, వెంకట హైమ పూజిత, అధికారులు, పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో

# శ్రీకాంత చారికి ఘన నివాళులు



ఖమ్మం, కెరటం న్యూస్

అమరవీరుల స్థూపం వద్ద 'మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఘన కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు . శ్రీకాంతాచారి త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోము అని స్వరాష్ట్ర సాధనలో అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమాలలో తన బలిదానంతో అగ్గిరాజేసిన అమరుడు కాసోజు శ్రీకాంతాచారి ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని పెంచారంటూ ఆయన త్యాగాన్ని నెటిజన్లు గుర్తు చేసుకుంటున్నారు . చనిపోయే ముందు కూడా' జై తెలంగాణ' అంటూ నినదించి.. ఆత్మబలిదానం చేసుకొన్న క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేమంటూ ఉద్యమకారులు అన్నారు. ఈ కార్యక్రమంలో డా.కేవీ కృష్ణారావు, దోకూపర్తి సుబ్బారావు, ములకలపల్లి సురేష్, పాలకుర్తి కృష్ణ, గుంతేటి వీరభద్రం, నైమ్, పగడాల నరేందర్, పద్మచారీ, బురాన్, అసిఫ్, బత్తిన మధు గౌడ్, నాగుల్మీరా, తెలంగాణ శ్రీనివాస్, గంగాధర్, రమాదేవి, లింగాల రవి, శ్రీనివాసరెడ్డి, మస్తాన్,అబ్దుల రెహమాన్, గరిడేపల్లి సత్యనారాయణ, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బహిరంద సభకు

# భారీ హెూర్డింగ్ లు ఏర్పాటు

ఖమ్మం, కెరటం న్యూస్

కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ నెల 29న ఖమ్మం నగరం కు రానున్న నేపథ్యంలో ప్రచారం జోరందుకుంది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మం నగరంలో ఈనెల 29,30,31వ తేదీలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా లక్ష మంది ప్రజలతో ఈనెల 29న ఇల్లెందు రోడ్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరు అవుతున్నారు. ఈ క్రమంలో నగరంలో పలు సెంటర్స్ లో భారీ హెూర్డింగ్ లను ఏర్పాటు చేశారు. %చీూ% రోడ్ లో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెూర్డింగ్ లను రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా




నలుమూలల నుంచి ప్రజలు, అభిమానులు కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో %జుఖ% నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్ , నర్రా రమేష్, భుక్యా.ఉపేంద్ర, డి నాగరాజు, ఇ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పూర్తికాని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు..సీపీఎం



**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాచల పట్టణంలో నిర్మాణమవుతున్నటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఏఎంసీ కాలనీ మనుబో తుల చెరువు ప్రాంతాలలో నిర్మిస్తున్న వాటిని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజున సిపిఎం బృందం పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ గతంలో సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేసినటువంటి ఇండ్ల నిర్మాణం ఐదు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పూర్తి కాలేదని నిర్మాణాలన్నీ నత్తనడక నడుస్తున్నాయని కావున వెంటనే పూర్తి చేసి అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేసినారు ఈ నిర్మాణానికి ముందు అక్కడ ఉన్నటువంటి నిర్వాసితులు 15 మంది వారి ఇండ్లను స్థలాలను డబల్ బెడ్ రూమ్ లోకి ఇచ్చినారు అని ముందుగా వారికి ఇళ్లను కేటాయించాలని ఇప్పటికీ కూడా కొంతమంది గుత్తేదారులు పనులు మొదలు పెట్టలేదని ఎప్పటికీ అవి పూర్తి అవుతాయని సందేహం వెలిబుచ్చినారు అనేక డబల్ బెడ్ రూమ్ ఇల్లు పునాదుల్లోనే తుప్పలు మొలిచి ఉన్నాయని అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారినాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు నాణ్యతలో రాజీ పడకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించి వెంటనే పూర్తి చేయించాలని కోరినారు ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు నిర్మించలేక ఖాళీ స్థలాలు ఉన్నటువంటి వారికి గతంలో ఐదు లక్షల రూపాయలు ప్రకటించి ఇప్పుడు మూడు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని చెప్పడం సరైన విధానం కాదని ఈ సందర్భంగా అన్నారు కావున తక్షణమే ప్రభుత్వం భద్రాచలం జరుగుతున్నటువంటి నిర్మాణాలను తొందరగా పూర్తి చేయించి నిజమైన లబ్ధిదారులకు అందించాలని భూమి లేని నిరుపేదలకు భూమి కేటాయించి ఇండ్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరినారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా పట్టణ నాయకులు సున్నం గంగా ,భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు ,పి. సంతోష్ ,యు జ్యోతి , ఎన్ నాగరాజు ,జి లక్ష్మణ్ ,చేగొంటి శ్రీను,ఎస్ డి ఫిరోజ్ ,శాఖ కార్యదర్శి లక్ష్మణ్ ,మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి కోయలను బహిష్కరించడం రాజ్యాంగాన్ని అవమానించడమే

**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: చంద్రుగొండ మండలం, బెండలపాడు గ్రామపంచాయతీ, ఎర్రపోడు గ్రామం నీ, సందర్శించిన రాష్ట్ర గోండ్వాన సంక్షేమ పరిషత్ బృందం మరియు అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం నాడు రాజ్యాంగ విరుద్ధంగా ఎర్ర బోడు గ్రామ బహిష్కరణ తీర్మానం బెండలపాడు గ్రామ పంచాయతీలో జరగడం చట్ట విరుద్ధం రాజ్యాంగ విరుద్ధమని ఈ సందర్భంగా గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా మన భారత దేశ రాజ్యాంగ నిర్మాత డా.అంబెడ్కర్ గారి చిత్ర పటానికి పూలతో స్మరించుకొని వారి ఆశయాలను ప్రాథమిక హక్కులను పొందే హక్కు ఈ భారత దేశంలో ప్రతి పౌరుడు కి ఉంది అని జై అంబెడ్కర్ అనే నినాదంతో ప్రసంగిస్తూ... ఇటీవల జరిగిన ఫారెస్ట్ రేంజర్ హత్యా విషయంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ విధి నిర్వహణలో భాగమై జరిగిన సంఘటనపై స్పందిస్తూ చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది చట్టానికి అందరూ సామానులే ఇలాంటి సంఘటనల ను ఖండిస్తూ ఇటువంటి సంఘటనలను మరి ఎక్కడా జరగకుండా ఉండాలని కోరుకుంటూ అలాగే పోడు భూమి సాగు చేసుకుంటూ జీవనాధారం కొనసాగిస్తున్న ఆదివాసీ కుటుంబాలకు పోడు భూమి పట్టాల విషయంలో ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. భారత రాజ్యాంగం పట్ల కనీస అవగాహన లేని సర్పంచ్, అధికారి, వారి అధ్యక్షతన జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవం నాడు గ్రామ బహిష్కరణ అనేది రాజ్యాంగ విరుద్ధం చట్ట విరుద్ధం.కావున అమాయక ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేసినందుకు ఇండ్ల నుండి అడవి నుండి మీకు ఇక్కడ జీవించే హక్కు లేదు అని నోటీసులు జారీ చేయడం గ్రామ బహిష్కరణ తీర్మానాలు చేయడం మానవ హక్కుల ఉల్లంఘన క్రింద భవిస్తూ పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని తెలియజేస్తూ గ్రామ బహిష్కరించిన తీర్మానం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులుకు ఈ యొక్క సందర్భంగా తెలియజేస్తూ.డి ఆర్ అంబేద్కర్ గారు భారత దేశ బడుగు బలహీన వర్గాల ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకొని వ్రాసిన రాజ్యాంగాన్నీ,

ఈ రోజున పాలకులు, అధికారులు ధనికులు, రాజ్యాంగాన్ని



అనుభవిస్తూ చల మని అవుతున్నారు.మా యొక్క ఆదివాసీ ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో చొరబడి ఆర్టికల్ 19 కి తూట్లు పొడుస్తు ఏజెన్సీ లో గిరిజనేతరులు నివాసం ఉంటున్నారు. ఏజెన్సీ 1/70 చట్టాలను పటిష్టంగా అమలు చేయకుండా ఆదివాసుల పై దాడులు చేయడం సరికాదు ఏజెన్సీ చట్టాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిస్తున్న నిధులను సైతం వారి యొక్క ప్రయోజనాల కోసం పక్కదారి పట్టిస్తున్నారు తెలియజేస్తూ అమాయక ఆదివాసులపై అధికారులు జులుం తగదు భారత రాజ్యాంగం ప్రకారం చట్ట ప్రకారం సామాన్యులకి ఒక న్యాయం, అధికారులకు ఒక న్యాయం, ధనికులకు ఒక న్యాయం, అని ఎక్కడా రచించి లేదు ఈ యొక్క సందర్భంగా తెలియజేస్తూ ఎర్ర పోడు ఆదివాసీలకు భారత రాజ్యాంగం అండగా ఉంటుంది అలాగే సంఘాలు ఉంటాయని రాష్ట్ర న్యాస్తానాలు వున్నాయి అని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని చట్టం ఎవరికి చుట్టం కాదని ఇక్కడ అందరికీ సమానమే ప్రజలు ప్రజాస్వామ్య దేశంలో వున్నాం అని గుర్తు చేస్తూ ప్రజలకు హక్కులు ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తూ %నతీ% అంబేద్కర్ ఆశయాలను మానవ హక్కులను సక్రమంగా నిర్వర్తిస్తే ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగవని ఈ సందర్భంగా తెలియజేస్తూ చట్టాన్ని గౌరవించి ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ యొక్క కార్యక్రమంలో జీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర రాంబాబు సున్నం నవీన్ గడ్డం చెన్నారావు కారం కృష్ణయ్య సమితి నరసింహారావు పద్దం నరేష్ తాటి రాజారావు పద్మ స్వామి కోసం నాగేంద్ర తదితర కార్యకర్తలు మానవ హక్కుల సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# టీబీ ఫ్రీ సర్వే పై వాలంటీర్లకు శిక్షణ



**భద్రాచలం, కెరటం న్యూస్**

జాతీయస్థాయిలో క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందంజలో ఉండి గత రెండు సంవత్సరాల నుండి బ్రాంజ్ అవార్డు గెలుచుకోవడం జరిగింది. 2023 సంవత్సరానికి గాను సిల్వర్ అవార్డుకి నామినేషన్ కాబడింది. వచ్చే వారంలో జిల్లాలో ఎన్నిక కాబడిన 10 టీంల చేత సర్వే నిర్వహించ బడుతుంది. కాబట్టి సబ్ నేషనల్ సర్టిఫికేషన్ ఫర్ టిబి ఫ్రీ యస్.ఎన్.సి-రౌండ్ 3 ప్రోగ్రామ్‌లో భాగంగా, భద్రాచలంలో సర్వేలో పాల్గొనబోతున్న ఎన్.టి.ఇ.పి ముఖ్య సిబ్బంది మరియు వాలంటీర్లకు డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమం జరిగింది. డాక్టర్ శ్రీగణ కన్సల్టెంట్ ఎన్.టి.ఇ.పి ప్రోగ్రామ్ సర్వే యాప్, రిజిస్ట్రేషన్ మరియు డేటా ఎంట్రీల సమకాలీకరణ మొదలైన వాటి గురించి వివరంగా వివరించబడింది. శిక్షణలో భాగంగా వాలంటీర్లకు స్టేషనరీలు, మాస్కులు, ఐడీ కార్డులతో కూడిన శానిటైజర్లు అందజేశారు.

# ఘంటసాల శతజయంతి ఉత్సవాలు



**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాచలం పట్టణంలోని తాత గుడి సెంటర్ నందుగల రామా మెడికల్ షాపు వద్ద పద్మ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా నేడు కూనవరం రోడ్డులోని ఉన్నటువంటి బి.యస్.ఆర్ ఫంక్షన్ హాలు లో సాయంత్రం 4 గం.కు సంగీత స్వర మాధురి కార్య క్రమం నిర్వహించటానికి ఏర్పాటు పూర్తి అయి నట్లుగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని హైదరాబాద్ సంగీత దర్శకులు వాణి వారి బృందం లోకల్ కళాకారులు కూడా పాల్గొంటారు. ఈకార్యక్రమ నిర్వాహకులు తిరుపతి వేంకటాచలం, లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు, భీమవరపు వెంకట రెడ్డి, చందు, తాతోలు దుర్గా చారి, కడాలి నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అవసరం మేరకు కేటాయింపులు చేపట్టాలి



## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లో కార్యాలయాల అవసరం మేరకు కేటాయింపులు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయం సిబ్బంది, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఖ్య, సెక్షన్ల మేరకు గదుల కేటాయింపు చేపడతామన్నారు. జిల్లా అధికారులు ఇప్పటికే వారి సిబ్బంది వివరాలు, ప్రస్తుతముంటున్న భవన వివరాలు తదితరాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ నకు మాత్రమే ఫర్నిచర్ ఉన్నందున, మొదటి, రెండో అంతస్తులో కేటాయించే కార్యాలయాలు ఫర్నిచర్ విషయమై ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్యాలయాల తరలింపుకు అన్ని విధాల సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు

# ఆత్మ విశ్వాసంతో ఎదగాలి

ఖమ్మంం, కెరటం న్యూస్ ప్రతినిధి



దివ్యాంగులకు వైకల్యం శాపం కాదు...మానసిక స్థైర్యం కల్పించడం ద్వారా వారి జీవితాల్లో చిరు దివ్వెలు వెలిగించాలని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సమస్యలను అధిగమిస్తూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో ఎంపీ నామ దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయి కి ఎదగాలని నామ ఆకాక్షిం చారు. దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందిం చేందుకు ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఇలా అవకాశమున్న ప్రతీచోట వారి ఆత్మ గౌరవాన్ని, ఆత్మస్థైర్యాన్ని, సాధికారతను పెంచే దిశగా అవసరమైన అన్ని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని వెల్లడించారు. రాబోయే కాలంలో దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరెన్నో కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నదని పేర్కొన్నారు. దివ్యాంగులను మనలో ఒకరుగా ఆదరిస్తూ వారి సాధికారత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా నామ పిలుపునిచ్చారు . దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సీఎం కేసీఆర్ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో తలెత్తుకొని బతికేలా వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగులకు రూ. 500 పెన్షన్‌తో సరిపడితే, స్వరాష్ట్రంలో ఒక కుటుంబంలో ఎంతమంది దివ్యాంగులు ఉంటే అంతమందికి రూ. 3016 పింఛన్ అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తు న్నారని చెప్పారు. ప్రతి నెలా 5 లక్షల మంది దివ్యాంగులకు రూ.3016 చొప్పున ఆసరా పింఛన్ లను అందజే స్తుందని, ఇది రికార్డ్ అన్నారు. ఇందుకోసం ఏడాదికి రూ.1800.96 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో ముందుకు సాగాలని నామ అన్నారు. ఆత్మ స్థైర్యం, ఆత్మ విశ్వాసం తో అభివృద్ధి చెందాలని నామ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం దివ్యాంగుల సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అత్యుత్తమ రాష్ట్రంగా గుర్తించి కేంద్రం అవార్డులు అందించిన విషయాన్ని నామ గుర్తు చేసుకున్నారు. దివ్యాంగుల (వికలాంగుల) శాఖను ప్రత్యేక శాఖగా స్వతంత్ర విభాగంగా ఏర్పాటు చేసిన చరిత్ర సీఎం కేసీఆర్ ది అన్నారు. రాష్ట్రంలో దివ్యాంగులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితబంధు పథకాలతో పాటు ఇతర ఇతర పథకాల్లో 5 శాతం రిజర్వేషన్, ఉద్యోగ నియామకాలలో 4 శాతం రిజర్వేషను అమలుచేస్తున్నామని నామ అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న దివ్యాంగుల కోసం ఉచిత కోచింగ్ తోపాటు మెటీరియల్, ఉద్యోగ సర్వీసుల్లో ప్రత్యేక అలవెన్సులు, ఎకనామిక్ రిహాబిలిటేషన్ సెంటర్లు, దివ్యాంగుల సలహా మండలి, ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వెబ్ సైట్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని నామ తెలిపారు. వీల్చైర్లు, త్రీ వీలర్ స్కూటీలు, చేతికర్రలు తదితర వాటిని సమకూరుస్తూ రోజువారి జీవితంలో వారు ఎదుర్కొనే ప్రతిబంధకాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నామని. నామ అన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం

# సిపిఎం పాదయాత్ర




వనం నాగయ్య (కెరటం న్యూస్)

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పాదయాత్ర ఈరోజు సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర నిర్వహించడం జరిగింది ఈ పాదయాత్రలో ముఖ్యమైన డిమాండ్లు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని సొంత స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్రకు ప్రజల నుండి స్పందన రావడం జరిగింది. ఈ పాదయాత్రలో భాగంగా సారధి నగర్ నుండి మెయిన్ బైపాస్ రోడ్డు నుండి వెంకటేశ్వర నగర్ సమ్మక్క సారక్క రోడ్ నగర్ ఆటో నుండి కాలవడు ప్రాంతం నుండి కూరగాయల మార్కెట్ వరకు ఈ యాత్ర కొనసాగింది కూరగాయల మార్కెట్ వద్ద పాదయాత్ర ముగింపు సభ జరిగింది ఈ ముగింపు సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని బెడ్ రూమ్ ఇల్లు లాటరీ పద్ధతి ద్వారా కాకుండా అర్హులైన వారికి ఇవ్వాలని అలాగే రేషన్ కార్డులు ఇవ్వాలని 57 సంవత్సరాల నుండి వారందరికీ కొత్త పెన్షన్ ఇవ్వాలని ఆ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం కార్యదర్శివర్గ సభ్యులు పత్తిపాక నాగ సులోచన, షేక్ ఇమామ్, కార్యదర్శులు పి రామకృష్ణ, తీగల మల్లారెడ్డి, గణపనేని పున్నయ్య, ఎస్ కే బాబు, ఎస్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ సేవలు

# ప్రజలకు ఎంతో మేలు

ఖమ్మం బ్యూరో (కెరటం న్యూస్)



ప్రతి నెలా తప్పకుండా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణలో మరిన్ని వైద్య సేవలు పెరగటానికి త్వరలో నూతన సంస్థల ద్వారా వైద్య సేవలు అందించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు %జూవీ% పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో %జూవీ% పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి నెలా జరుగుతున్న ఉచిత బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటింటికీ వైద్యులను పంపి ఉచితంగా టెస్ట్ లు చేయడం ద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టడానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో నిరంతరం ఉచితంగా మరిన్ని వైద్య సేవలు పెంచు తున్నట్లు తెలిపారు. ఫాస్ట్ ఫుడ్, ఆయిల్ ఆహారం చాలా మితంగా తీసుకోవాలని ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఉచిత మెడికల్ క్యాంపు నడుస్తుంది అని, ప్రతి నెలా ప్రత్యేకంగా ఒక్కొక మెడికల్ అంశంపై డాక్టర్ వచ్చి వైద్య సేవలు అందించడం ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది అని తెలిపారు.మనిషి తన జీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు, ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా బిపి షుగర్, మరియు కంటి పరిక్షలు, కంటి పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి షుగర్ కు నెలకు సరిపడా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, ప్రముఖ డాక్టర్లు జె. రణధీర్, రావిళ్ళ రంజిత్, సి భారవి, కొల్లి అనుదీప్, జెట్ల రంగారావు, పి.సుబ్బారావు, నాయకులు వై.శ్రీనివాసరావు, శివనారయణ, నర్రా రమేష్, పి ఝాన్సీ,కాంపాటి వెంకన్న, పి వాసు, జె వెంకన్న బాబు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం ,తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ ప్రయోగం విజయంపై

# ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హర్షం

ఖమ్మంబ్యూరో (కెరటం న్యూస్)



తెలంగాణకు చెందిన 'ధృవ' స్పేస్ టెక్ ప్రయివేట్ సంస్థ ద్వారా, శనివారం శ్రీహరికోట నుంచి ప్రయోగించబడిన రెండు నానో శాటిలైట్స్ విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశించడం పట్ల ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో కు చెందిన పిఎస్ఎల్వీ-సి 54 తో పాటుగా హైద్రాబాద్ స్టార్టప్ కంపెనీ ధృవ స్టార్టప్ సంస్థ పంపిన 'తై బోల్ట్ 1 మరియు తై బోల్ట్ 2' అనే రెండు నానో ఉపగ్రహాల ప్రయోగం విజయవంతం కావడం దేశ ఔత్సాహిక అంకుర సంస్థల చరిత్రలో సుదినంగా వారు పేర్కొన్నారు. ప్రయివేటు రంగం ద్వారా ఉప గ్రహ ప్రయోగాల చరిత్రలో మరో గొప్ప విజయం అని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలిపారు. టిహబ్ సభ్య సంస్థ అయిన, స్కైరూట్ స్టార్టప్ కంపెనీ ఇటీవలే ప్రయోగించిన విక్రమ్ ఎస్ శాటిలైట్ విజయవంతం కావడం ద్వారా దేశ ఉప గ్రహ ప్రయోగాల చరిత్రలో తెలంగాణ స్టార్టప్ కంపెనీ మొట్ట మొదటి సంస్థగా చరిత్రను లిఖించిందని వారు అన్నారు.

‘ఎంతో అపురూపమైన ఆడజన్మకు పరిపూర్ణత ఆమె..పసుపు తాడు ఒకటే మహాభాగ్యమై భర్తనే సర్వస్వంగా భావిస్తూ పతే లోకమై గడపాల్సిన సనాతన సాంప్రదాయ గుజరాతీ కుటుంబంలో పుట్టి పెరిగినా, నేడు ఆమె ఒక శక్తి.. మహిళాలోకానికి సరైన దిక్సూచీ కూడా..ఏ పూజ చేసినా, నోము నోచినా తన భర్త, పిల్లలకోసమే తపించాలన్న సంప్రదాయ పద్ధతులతో పాటు పద్మవ్యూహాన్ని మించిన రాజకీయ చదరంగాన్ని గెలిచిన మహరాణిలా.. నేడు ఆమె ఒక సైన్యంలా ప్రజల్లోనే గడుపు తుంటారు.. మధిర నియోజకవర్గ బరిలో ఎందరో ఉద్దండులను మట్టి కరిపించి తన భర్త మల్లు భట్టివిక్రమార్కకు హ్యాట్రిక్ విజయాలను దక్కేలా చేసిన సమరంలో ఆమెది సగం సాత్ర ఉందంటే అతిశయోక్తి కాదు. సహధర్మచారిగా, అమ్మగా, రాజకీయ నాయకురాలిగా అన్నింటా ఆమెకు దక్కిన మార్కులు నూటికి నూరు. అందుకే మధిర ఎమ్మెల్యే భట్టికి ఇల్లాలిగా, మార్గదర్శిగా, ఘన చరితకు నాందిపలికేలా నమోదు చేస్తున్న సంచలన విజయాల వెనుక ఎమ్మెల్యే భట్టితో పాటు ఆమె పడిన కష్టమే కనిపిస్తుంది.. రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేని హైందవ గుజరాతీ సాంప్రదాయ కుటుంబం నుండి వచ్చినా ఆమె మధిర మనుషుల మనసుగెలిచారు. ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలనే సూత్రానికి అనుగుణంగా జీవించి చూపించే తన భర్త అడుగు జాడల్లో పయనిస్తూ నిత్యచైతన్య శీలిగా ఒక్కో మెట్టూ ఎక్కుతూ మరిన్ని విజయాలు సాధిం చేందుకు ముందడుగు వేస్తున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నందిని విక్రమార్కను కోరుకుంటున్నారు. నేడు సీఎల్పీ నేత, తెలంగాణ కాంగ్రెస్ ఆశాదీపం, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా ఆమె ప్రస్థానంపై కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...

వనం నాగయ్య, కెరటం న్యూస్

# భట్టి చెక్కిన పొలిటికల్ శిల్పం..

# మల్లు నందిని

## భట్టివిక్రమార్క హ్యాట్రిక్ విజయాల్లో ఆమె పాత్ర అమోఘం





### నందిని జీవితం ఓ కమ్మని కావ్యం..

స్త్రీ మూర్తిగా, ఇల్లాలిగా, అమ్మగా, రాజకీయ నాయకురాలిగా మల్లు నందిని జీవితం ఓ కమ్మని కావ్యం అని చెప్పాలి. ఆమె ప్రస్థానాన్ని పరిశీలించిన ఎవరికైనా అదే స్ఫురణకు వస్తుంది. ఆమె పూర్వీకులది గుజరాత్ ప్రాంతం కానీ తాత ముత్తాల కాలంలోనే సికింద్రాబాద్ వచ్చి స్థిరపడ్డారు. వృత్తి రిత్యా హైకోర్టు న్యాయవాది అయిన చందూలాల్, మంజుల దంపతుల నలుగురు సంతానంలో నందిని మూడో సంతానం. నందిని ఇద్దరు సోదరులు ప్రముఖ కంపెనీల్లో ఉన్నత స్థానంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పూర్తిగా సనాతన హిందూ సాంప్రదాయ కుటుంబం.

- అపరచాణక్యుని సక్సెస్ వెనుక సగపాలు ఆమె
- సహ ధర్మచారిగా, అమ్మగా సరిలేని వరం
- నిత్య చైతన్య శీలిగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు అమ్మలాంటి అనుభూతి
- సేవా కార్యక్రమాల్లోనూ విరాజిల్లుతున్న ‘అమ్మ’ సేవలు
- ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలంటున్న పార్టీ శ్రేణులు
- నేడు సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని బర్త్‌డే



నిత్యం పూజలు చేస్తూ ఇంటి గడప దాటని కుటుంబం. అందులో ఆడవాళ్లంటే మరీ క్రమశిక్షణగా చూసుకునే కుటుంబం. కుటుంబంలో చిన్ననాటి నుండే నందిని ఎంతో గారాబంగా అల్లారు ముద్దుగా పెరిగింది. సంపన్న కుటుంబమే అయినా ఎదుటి వారికి సాయం చేయడంలో ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉండే కుటుంబం వారిది. ఈ పరిస్థితుల్లో ఎంతో అణకువతో పెరిగిన ఆమె ఇప్పుడు యావత్ తెలంగాణకే కాదు, ఏపీ సహా ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వరకూ ఆమె పరిచయం అక్కరలేనంతగా అయిపోయారంటే అతిశయోక్తికాదు. భర్త అడుగు జాడల్లో పయనిస్తూ ఒక్కో మెట్టు ఎక్కుతూ జీవితాన్ని పూర్తిగా ప్రజల సేవకు అంకితమిచ్చారు.



## అపరచాణక్యుని విజయాల వెనుక ఆమె

మల్లు నందిని తనభర్త భట్టివిక్రమార్క అడుగుజాడల్లో నడుస్తూ ఆయనకు తగ్గ ఇల్లాలిగా ఆయన విజయాలను ముందుకు తీసుకెళుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఏకపక్షంగా 2014, 2018లలో టీఆర్ఎస్ పార్టీ విజయాలు సాధించిన సందర్భంలోనూ తన సత్తా చాటి అద్భుతమైన విజయాలను సొంతం చేసుకున్న మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క వరుసగా 2009,2014, 2018 సంవత్సరాలలో శాసనసభకు ముచ్చటగా మూడు సార్లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో తన శక్తిమేరకు నందిని కృషిచేశారు. మధిర నియోజకవర్గంలో ఇప్పటి వరకూ మొత్తం 16సార్లు శాసనసభకు ఎన్నికలు జరుగగా 2009, 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధిగా బరిలో దిగి వరుస విజయాలను నమోదుచేసి మధిర నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించిన మల్లు భట్టి విక్రమార్క తన ప్రత్యేకతను చాటుకున్నారు. మొత్తం ఇప్పటి వరకూ రాజకీయాల్లో అపరచాణక్యునిగా ముద్ర పడిన మల్లు భట్టివిక్రమార్క విజయాల వెనుక ఆమె కృషి నిర్విరామమనే చెప్పాలి. ఇటీవల భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్‌లోనూ, అంతకు ముందు పాదయాత్ర కూడా విజయం సాధించేందుకు ఆయన అడుగులో అడుగేస్తూ నందిని కాంగ్రెస్‌శ్రేణులనుఉత్సాహపరుస్తూ నడక యాత్రలో ఆయనతోపాటు ముందు వరుసలో నడిచారు.



## 'అమ్మ' పౌండేషన్ పేరు అర్ధంలోనూ పరమార్ధం

తన భర్త చీఫ్ విప్‌గా, డిప్యూటీ స్పీకర్‌గా, రాష్ట్ర రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉంటున్న క్రమంలో మల్లునందిని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో 'అమ్మ పౌండేషన్'ను స్థాపించారు. అమ్మ అనేపదంలో 'అ' అంటే అఖిలాండ, 'మ' అంటే మాణిక్యమ్మ అని భట్టి విక్రమార్క అమ్మానాన్న ఇద్దరి పేర్లు కలిసి వచ్చేలా అమ్మ పౌండేషన్‌ను స్థాపించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు పైసా ఖర్చులేకుండా కార్పొరేట్ వైద్యం అందించాలన్న ఆశయంతో పౌండేషన్ స్థాపించి తను చైర్మన్‌గా ఉంటూ వేలాది మంది మహిళలకు ప్రధానంగా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్, గుండె,



## మా క్యాడరే మాకు ఆస్తి..



మాకు కాంగ్రెస్ పార్టీయే కుటుంబం. మా క్యాడరే మాకు ఆస్తి. సొంత బిడ్డల్లా వారిని చూసుకుంటాం. వారి కష్టాల్లో పాలు పంచుకోవడం ఆనందంగా ఉంది. తెలంగా రాష్ట్రానికి భట్టివిక్రమార్క లాంటి నాయకుడు చాలా అవసరం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు అమలుచేసేందుకు కాంగ్రెస్‌పార్టీ సిద్ధంగా ఉంది. అమ్మ పౌండేషన్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్పవిషయం. వరుసగా నాలుగు ఎన్నికల్లో ప్రజలు ఆదరించారు. ఏమిచ్చినా మధిర నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేము. ముందు ముందు కూడా ప్రజల అభివృద్ధికి కృషిచేస్తాం.

- మల్లు నందిని విక్రమార్క



నేడు
మల్లు నందిని పుట్టినరోజు. ఆమె
పుట్టిన రోజు వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా
వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా
అన్ని నియోజకవర్గాల్లోనూ నందిని పుట్టినరోజు వేడుకలు
జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఖమ్మం, మధిర, పాలేరు, వైరా,
కొత్తగూడెం, సత్తుపల్లి, భద్రాచలం, పినపాక, ఇల్లందు తదితర

## నేడు మల్లు నందిని బర్త్‌డే..జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు

నియోజవర్గాల్లో పుట్టిన రోజు వేడుకలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేశారు.
రక్తదాన శిబిరాలు, పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు, పాలు
పంపిణీ, తదితర కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ శ్రేణులు
ఏర్పాట్లు చేశాయి. మహిళా కాంగ్రెస్ కూడా ప్రత్యేక ఏర్పాట్లు
చేస్తున్నారు. పలు చోట్ల కేక్ కట్ చేసేందుకు ఇప్పటికే
సంబరాలు ప్రారంభమయ్యాయి.

క్యాన్సర్, చాతీ, లివర్, తదితర కీలక ఆర్గాన్స్‌కు కార్పొరేట్ వైద్యులను హైదరాబాద్, బెంగళూరు, సికింద్రాబాద్ లాంటి నగరాలనుండి ప్రముఖ వైద్యులను రప్పించి మధిర నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరం ఉన్నవారిని రప్పించి వైద్యం అందించారు. మెగా కంటి వైద్య శిబిరం, రక్తదాన శిబిరం, తదితర క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యం కలిగించారు.



**సహధర్మచారిగా, ఇల్లాలిగా, అమ్మగా పరిఢవిల్లుతున్న స్త్రీమూర్తి**

ఇంటి గడపదాటని సంప్రదాయం నుండి ఏకంగా నియోజకవర్గాన్ని చుట్టేసి రావడంతో పాటు ఎవరెవరు ఏంటో పూర్తిగా అవగతం చేసుకునేంతలా మారిపోయి ఒక పక్క కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నాయకునిగా ముద్రపడినభట్టి విక్రమార్కకు సతీమణిగా, మంచి ఇల్లాలిగా, ఇద్దరు కుమారులకు తల్లిలా, వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలకు ఆత్మీయ తల్లిలా, ప్రజాప్రతినిధులకు మార్గదర్శిగా అన్నింటా రాణిస్తూ ఆమె తన ప్రత్యేకతనుచాటుకున్నారు. భట్టివిక్రమార్క, నందిని దంపతులకు ఇద్దరు సూర్య విక్రమాదిత్య, సహేంద్ర విక్రమాదిత్య కుమారులున్నారు. వారిలో సూర్యవిక్రమాదిత్య బోస్టన్‌లో ఉన్నత విద్యను పూర్తిచేశారు. చిన్నకుమారుడు సహేంద్ర విక్రమాదిత్య ప్రస్తుతం లాస్‌ఏంజిల్స్‌లోని ప్రపంచలో ప్రఖ్యాతిగాంచిన, హాలీవుడ్ నటులు ఉండే ప్రదేశంలోని టాప్ యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్య చదువుతున్నారు. ఇద్దరు కుమారులు కూడా క్రికెట్‌లో రాణిస్తున్నారు. తొలుత ఆమె మెట్టినిల్లు లక్ష్మీపురం గ్రామంలో తన సేవా కార్యక్రమాలు చేపట్టి నేడు యావత్ నియోజకవర్గంలో అందరికీ తన ఫౌండేషన్ ద్వారా వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.



**ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్న పార్టీ శ్రేణులు**

ఒక పక్క సుదీర్ఘమైన రాజకీయ అనుభవం, మరోపక్క సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న మల్లు నందిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా తన ఇద్దరు కుమారులను ఉన్నత చదువులు చదివిస్తూ భర్త అడుగుజాడల్లో నడుస్తూ ఆమె తన జీవితాన్ని సార్ధకం చేసుకున్నారు. 2009నుండి నేటి వరకూ ఎమ్మెల్యేగా భర్త చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొంటూ సంక్షేమ ఫలాలు నిజమైన పేదలకు అందేలా కృషి చేస్తున్నారు.







## భట్టితో తొలిచూపు ఒక పరిచయం.. మలిచూపు పరిణయం

ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ)లో 1994లో బిజినెస్ మేనేజ్‌మెంట్ చదివ డానికి వెళ్లిన నందిని తొలిసారిగా మల్లు భట్టివిక్రమార్కను చూశారు. అప్లికేషన్ పూర్తిచేయడం, సీటు కోసం దరఖాస్తు చేసే క్రమంలో భట్టి ఆమెకు సహాయం చేశారు. నాడు వారిద్దరి మధ్య ఏర్పడిన తొలి పరిచయం కాస్త ప్రేమగా మారి మరుసటి ఏడాదికి 1995మే 10న వారి పరిణయం కూడా అయింది. అప్పటికే ఉమ్మడి ఏపీ వ్యాప్తంగా మల్లు కుటుంబానికి రాజకీయంగా ఎంతో పేరు ఉండేది. కానీ ఆయనతో పరిచయం అయిన రోజుల్లో ఆయనగురించి అంత లోతుగా నందినికి తెలియదు. నిత్యం ప్రజలతో కలిసి ఉండే కుటుంబ నేపథ్యం భట్టి విక్రమార్కది కావడం, ఇంటి గడప దాటని సనాతన సంప్రదాయ కుటుంబం నందినిది. పూర్తిగా వైరుధ్యమైన ఇంట్లో ఆమె కుదురుకోవ డానికి కనీసం నాలుగైదు సంవత్సరాలు పట్టింది.

